రాగం :

తాళం :

రచన :

సంగీతం :

గానం :

# 5. ఓం హరా శంకరా!

ప॥ ఓం హరా శంకరా! హర హర! ఓం హరా శంకరా! ॥2॥

వందనం దిగంబరా! వందితా పురందరా!

ఇందుధర ధురంధరా! హిమాచలాగ్ర మందిరా! ॥ఓం హరా శంకరా!॥

చ॥1 అంగజమదసంహారా! హర హర! ఆశ్రితజనమందారా! శివ శివ

గంగాధర ముదమారా! హర హర! గౌరీవర! రావేరా శివ శివ

లింగ! ధృతకురంగ! వృషతురంగ! మంగళాకరా! ॥ఓం హరా శంకరా!॥

చ॥2 అంజలిదే గైకోరా! హర హర! ఆర్తిని బాప వదేరా! శివ శివ

మంజుల భాష సుధీరా! హర హర! మామకదోష నివారా! శివ శివ

కంజభవనుతాఢ్య దైత్యభంజనా! హరా హరా! ॥ఓం హరా శంకరా!॥

చ॥3 కుండలిభూష మహేశా! హర హర! కుంజర దనుజ వినాశా! శివ శివ

చండిక హృదయనివాసా! హర హర! ఖండిత కాలుని పాశా! శివ శివ!

మండలంబులెల్ల నిండియుండినా పరాత్పరా! ॥ఓం హరా శంకరా!॥